# 'కర్ణ పిశాచి'

-విశాల వియోగి



ముకుందరావు ఇల్లు ఆరోజు కళకళలాడి పోతోంది. కారణం... మూడేళ్ళుగా ఎదురుచూసిన టెలిఫోన్ కనెక్షన్ ఆరోజు ఇంటికి రావడం.

ముచ్చటగా స్కై బ్లూ కలర్ టెలిఫోన్ తీసుకున్నాడు ఎస్.టి.డి. ఫెసిలిటీతో సహా.

ఇంతకీ ముకుందరావు చకోరపక్షిలా ఫోన్ కోసం ఎందుకు ఎదురుచూడాల్సి వచ్చిందంటే... అదొక స్టేటస్ సింబల్‌గా అతను భావించుకోవడం, అతని బంధువులందరికీ ఫోన్లు ఉండడం, అస్తమానం వాళ్ళందరూ ఎస్.టి.డి.లో పలకరించుకోవడం తదితర కారణాల మూలంగా.

అన్నిటి కంటే ముఖ్యం.. ముకుందరావు అల్లుడు అమెరికాలో ఉంటున్నాడు. తనకే గనుక ఫోన్ ఉంటే ఎప్పుడైనా ఫోన్‌లో అమ్మాయి కాని, అల్లుడు కాని మాట్లాడతారని అతని ఆశ.

ముకుందరావు లెక్చరర్. అతని భార్య సుజాత హైస్కూల్ టీచర్. వారికి ముచ్చటగా ముగ్గురు కూతుళ్ళు!

మొదటి కూతురికి పెళ్ళయి అమెరికా వెళ్ళింది. రెండోది పంకజం డిగ్రీ అయిపోయి పి.జి.లో చేరింది. మూడోది... సరోజ డిగ్రీ చదువుతోంది . పిల్లలు రత్నాల్లా, బాపుగీసిన బొమ్మల్లా ఉంటారు.

సుజాత ఫ్రెండ్స్ సర్కిల్‌కి ఫోన్స్ ఉన్నాయి. పంకజం, సరోజకు ఫోన్‌లంటే భలే మోజు! ఫోన్‌కు డబ్బులు కట్టి మూడేళ్ళు నిరీక్షించారు.

ఈరోజు వారి కోరిక ఫలించింది.

ట్రింగ్... ట్రింగ్...

అందరూ భోంచేస్తున్నారు. ఫోన్ రింగు విన సొంపుగా ఉంది.

"ఎంత ఖంగున మోగుతోందో పిచ్చిముండ" సుజాత ముచ్చటపడింది.

"మనం అందరికీ ఫోన్లు చేసేశాం.. వాళ్ళు కూడా మనకి ఫోన్లు చేశారు మరి ఇంత రాత్రి మనకు ఫోన్ చేసేది ఎవరబ్బా?..." విస్మయంగా అన్నాడు రావు.

ట్రింగ్... ట్రింగ్... ఫోన్ మోగుతూనే ఉంది.

సరోజ లేవబోయింది ఫోన్ తియ్యడానికి.

"వద్దులే సరోజా, తినే కంచం ముందు నుండి ఏంలేస్తావ్...అవసరమనుకుంటే వాళ్ళే మళ్ళీ చేస్తారు' సుజాత చెప్పింది.

పంకజం ఫోన్ దగ్గరికి నడిచి రిసీవర్ తీసుకుంది.

"హలో .. పంకజం స్పీకింగ్...'

"హాయ్! పంకజం... బాగున్నావా" మగగొంతు పరామర్శ. పంకజంకు బాయ్ ఫ్రెండ్స్ లేరు. ఆమె నివ్వెరపోయింది.

" ఎవరు మాట్లాడేది?"

"హలో! డార్లింగ్... నన్ను గుర్తు పట్టలేదా... ఆ రోజు నువ్వు నాకు స్వీట్ కిస్ ఇచ్చావు.."

"షటప్... రాంగ్ నెంబర్!" పంకజం ఫోన్ విసురుగా పెట్టేసింది.

"ఎక్కడనుండమ్మా ఫోన్?" ముకుందరావు అడిగాడు.

'రాంగ్ నెంబరు... మనకి కాదు..." ముభావంగా చెప్పింది.

"అంత సెపు పట్టుకుని వింటూంటే..." సందేహం

"ఏదోసోది... ఎవరో అనుకుని ఏదో చెబుతూంటే' తొట్రు పడింది.

ట్రింగ్.... ట్రింగ్.. ట్రింగ్...


మళ్ళీ ఫోన్ మోగింది. ముకుందరావు భోజనం పూర్తయింది. లేచి వెళ్ళి ఫోన్ అందుకున్నాడు.

"హలో.... ముకుందరావు హియర్..."

అవతల ఫోన్ పెట్టేసిన చప్పుడయింది.

రాంగ్ నెంబర్ అన్నమాట.

వారం రోజులు గడిచాయి.. ఫోన్ పాతబడింది.



ఇప్పుడు అంత తరచుగా కాల్స్ చేయడం లేదు. అవసరం ఉంటే లోకల్ కాల్ చేస్తున్నారు... లేకపోతే అదీలేదు.

ఆ రోజు రాత్రి పదకొండయింది. టి.వి. కట్టేసి నిద్ర కుపక్రమించారు.

ట్రింగ్... ట్రింగ్...

ఫోన్ మోగింది..

పంకజం ఇంకా పడుకోలేదు... ఫోన్ తీసి,

" హలో... " అంది.

" మాట్లాడ్తోంది ఎవరూ?"

"ఇది ముకుందరావు గారిల్లండీ.."

"ఐసీ... మీరు?"

"వారి రెండో అమ్మాయి... పంకజాన్ని... మీరెవరు?"

'నాపేరు రాజు. పంకజం... ఐలవ్ యూ... దయచేసి ఫోన్ పెట్టెయ్యకు... నా మాటలు విను. నీకోసం తపించిపోతున్నాను... ఎప్పుడూ నీ ధ్యాసే! ఐలవ్ యూ!" ఏదో మగగొంతు.

పంకజం ముందు కంగారు పడ్డా, తరువాత రాజు ఎవరా అని ఆలోచన్లో పడింది. ఎక్కడా ఆపేరు విన్నట్టు లేదు.

"సారీ! మీరెవరో నాకు తెలీదు..."

" కాని మీరు నాకు తెలుసు... మీరు చాలా అందంగా ఉంటారు... మీ గొంతు తియ్యగా ఉంటుంది... మీరు నాకు నచ్చారు... నేను ప్రేమిస్తున్నాను పంకజం... నా ప్రేమ స్వీకరించండి..'

పంకజంకు భయం వేసింది.

"సారీ! నాకు ఇదివరకే పెళ్ళయింది..." బుకాయించింది.

"అరే.... దొంగముండ! ఆ మాట ముందు చెప్పవేం..." కరుగ్గా వినిపించింది అవతలి వైపునుండి.

పంకజం ఫోన్ క్రెడిల్ చేసింది. ఆమె గుండెలు దడదడా కొట్టుకున్నాయి. తను అబద్ధం చెప్పకుండా ఉంటే ఇంకేం చెప్పేవాడో... అతని ఫోన్ నెంబర్ తీసుకుని ఉండాల్సింది చాలా పొరపాటు చేసింది.. ఆలోచిస్తోంది.

'ఏంటే అలా కంగారు పడుతున్నావు?" సరోజ అడిగింది... పడుకోబోతోన్న అక్కను చూస్తూ.

పంకజం సరోజకు జరిగిందంతా చెప్పింది .

"అరే! నన్ను పిలవాల్సింది... వాడికి బుద్ధి

చెప్పేదాన్ని."

స్వతహాగా ధైర్యస్తురాలైన సరోజ అంది.

"వాడెవడో నీకు తెలిసిన వాడైనా ఉంటాడు లేదా పనీపాటా లేక చేతికందిన నెంబర్లు డయల్ చేసే రోమియో అయినా అయి ఉంటాడు"

కనబడు. నీ అంతుచూస్తాను!"

"అదేదో చూద్దువుగాని ముందు లాడ్జికి రా .. ఎవరు అంతు ఎవరు చూస్తారో అప్పుడు చూద్దాం."

"నీలాంటి బేవార్సు గాళ్ళతో మాట్లాడటం నాదే తప్పు... ఒక అబ్బ, అమ్మకు పుట్టి ఉంటే మళ్ళీ ఫోన్

**మీరు నాకు తెలుసు... మీరు చాలా అందంగా ఉంటారు... మీ గొంతు తియ్యగా ఉంటుంది... మీరు నాకు నచ్చారు... నేను ప్రేమిస్తున్నాను పంకజం... నా ప్రేమ స్వీకరించండి...**

"ఏమో! బాబూ.. ఈసారి ఫోన్ మోగితే నే నెత్తను" భయంగా చెప్పింది పంకజం.

కాని తల్లి తండ్రులు లేనప్పుడు సరోజ ధైర్యానికి పరీక్ష ఎదురైంది!

మర్నాడు సాయంత్రం... ఫోన్ మోగింది. ఈసారి సరోజ అందుకుంది.

... ఎందుకైనా మంచిదని చెవికి రిసీవర్ని ఆనించి పెట్టుకుంది.

"హలో... హలో.. హలో..." ఏదో మగగొంతు అట్నించి విన్పిస్తోంది.

'ఎవరు కావాలి?" సరోజ ఉండ బట్టలేక అడిగింది.

"ఎవరు మాట్లాడేది..."

"రింగ్ చేశారుగా... మీకు తెలీదా ఎవరిల్లో?"

"ఒక్కొక్కప్పుడు రాంగ్ నెంబర్లు తగులు తుంటాయి"

"మీరే డయల్ చేశారు."

" మీ నెంబరు ఏది?"

"సారీ... రాంగ్ నెంబర్"

ఫోన్ పెట్టేస్తూ చెమట పట్టిన ముఖాన్ని తుడుచుకుంది.

ట్రింగ్... ట్రింగ్...

మళ్ళీ ఫోన్ మోగింది.

సరోజ తీసుకుంది.. మాట్లాడకుండా వినడం మొదలెట్టింది...

"నీ కోసం లాడ్జ్ బుక్ చేశాను. వెంటనే వచ్చేయి... స్వర్గం చూపిస్తాను... తెల్లారేలోగా నిన్ను ఇంట్లో వదిలి పెడతాను... నీ కోసం అన్నీ రెడీ చేసి ఎదురుచూస్తున్నాను...."

ఆవేశం బుస్సున పొంగి... ఆమె మొహం కందగడ్డ అయింది.

"రేయ్! స్కౌండ్రల్... ధైర్యముంటే ఎదురుగా చెయ్యకు" ధడాల్న ఫోన్ పెట్టేసింది.

ఆ వేశంతో ఆమె ఒళ్ళు భగ భగ మండిపోతోంది.

ఫోన్ మళ్ళీ రింగయింది. ఫోన్ తీసుకుంది.

"యూ ఇడియట్! నీకెన్ని సార్లు చెప్పాలి... పురుగులు బడి ఛస్తావు. ఫోన్ పెట్టెయ్..." సరోజ విసురుగా అంది.

"హలో! నేను... భానుప్రకాష్ని.... మీ నాన్నగారు లేరా..." అట్నుంచి మాటలు విన్పించాయి.

సరోజ తేరుకుంది. సిగ్గుపడింది. తనను తాను కంట్రోలు చేసుకుంది. అట్నుంచి అంకుల్.. ఏంచేయాలో ఒక్క క్షణం తోచలేదు...

" సారీ..రాంగ్ నెంబర్" అని పెట్టేసింది.

ఈ వ్యవహారం అతనికి తెలియడం ఆమె కిష్టం లేదు.

"అక్కా! ఈసారి ఫోన్ వస్తే నువ్వు ఎత్తు. అంకుల్ భానుప్రకాష్ చేస్తున్నట్టున్నారు. నేను లేనని చెప్పు.'

ఊహించినట్లుగానే ఫోన్ రింగయింది. పంకజం ఫోన్ అందుకుని మాట్లాడింది.

"అంకుల్... నేను... పంకజాన్ని... మీకెవరు కావాలి.. సరోజ ఇంట్లో లేదు..." గబగబా చెప్పేసింది.


"అయితే నేను ఇంటికి రానా.. స్వర్గంలో విహరిద్దాం.. ఏం పంకజం.. నేను నీకు నచ్చలేదా.. నీకోసం ఏం చెయ్యమన్నా చేస్తాను... ఒక్కసారి నీకౌగి లిలో... ఇంక అడగను... ప్లీజ్..." అట్నుంచి వెకిలి నవ్వులు.. ఇంకా ఏవేవో మాటలు...

పంకజం ఫోన్ పక్కన పడేసి పరుగెత్తింది. సరోజకు అర్థమైంది... ఫోన్ అందుకుని అరిచింది.

"రేయ్! ధైర్యముంటే నీ నెంబర్ చెప్పు.. పేరు చెప్పరా... ఇడియట్."

అట్నుంచి వెకిలినవ్వులు.. ఫోన్ పెట్టేశారు.

క్రమంగా ఆ ఇంటికి రాంగ్ కాల్స్ రావడం పరిపాటయింది. ముకుందరావుకు.. సుజాతకు కూడా



# సంజయ్ ఆశ

**'తేజాబ్'** చిత్రం అనిల్‌కపూర్ కెరీర్‌ని గొప్ప మలుపు తిప్పింది. ఈ చిత్ర దర్శకుడు ఎన్. చంద్ర.

ఇప్పుడు అనిల్ తమ్ముడు సంజయ్‌కపూర్ హీరోగా 'బేకాబూ' అనే చిత్రం రూపొందిస్తున్నాడు ఎన్.చంద్ర.

తన అన్నకి వచ్చినట్టుగానే తనకీ సినిమా ద్వారా మంచి క్రేజ్ వస్తుందనే ఆశతో ఉన్నాడు సంజయ్! ఈ సినిమాలో మమతా కులకర్ణి హీరోయిన్!

ఏవో కారణాల వల్ల సంజయ్ - మమతా కులకర్ణి 'మాటలు' మానేస్తే ఈ చిత్రం షూటింగ్‌లో వాళ్ళిద్దర్ని దర్శకుడు చంద్రాయే కలిపాట్ట!

-మౌర్య.

కొన్ని వచ్చాయి. సుజాత ఫోన్ ఎత్తగానే బండ బూతులు మాట్లాడేవారు. ఒకసారి..

"మీ ఆయన్ని వదిలిపెట్టి నన్ను పెళ్ళిచేసుకో" అని కూడా వేధించారు.

ముకుందరావుకైతే బెదిరింపు ఫోన్లు వచ్చాయి.

"నువ్వు ట్యూషన్లు చెప్పడం మానకపోతే కంప్లయింట్ ఇచ్చి జైల్లో పెట్టిస్తా"మని బెదిరించారు.

ఇంకోసారి..

"పంకజానికి సంబంధాలు చూస్తున్నావా.. జాగ్రత్త! ఆమెను ఇంకొకరికి ఇచ్చి వివాహం చేస్తే దారుణ పరిణామాలుంటాయి" బెదిరించారు.

ముకుందరావుకు పిచ్చెక్కి, టెలిఫోన్ డిపార్టుమెంట్‌కి కంప్లయింట్ ఇచ్చాడు.

అతని ఫోన్ వాళ్ళు అబ్జర్వేషన్‌లో పెట్టారు. రోమియోలకు ఆ విషయం ఎలా తెల్సిందో గానీ ఫోన్‌లు రావడం కొంచెం తగ్గింది.

'ఏం సార్... ఫోన్లు ఎవరు చేస్తోంది కనిపెట్టారా?' అడిగాడు ముకుందరావు టెలిఫోన్ వాళ్ళని.

"కొన్ని కనుక్కో గలిగాం..." తాపీగా చెప్పారు డిపార్ట్‌మెంట్ వాళ్ళు.

'మరి వాళ్ళ వివరాలు మాకివ్వండి... వాళ్ళమీద యాక్షన్ తీసుకుంటాం"

"సారీ సార్! వారి వివరాలు మీకివ్వడానికి మా రూల్సు ఒప్పుకోవు"

"ఎందుకొప్పుకోవు... నేను బాధితుడ్ని... మీరు పేరు చెప్తే.. వాళ్ళని జైలుకి పంపిస్తా.."

" సారీ! వాళ్ళ పేర్లు చెప్పే పవర్స్ మాకు లేవు"

"మరి ఏం చేస్తారు?"

"వాళ్ళకి వార్నింగ్ ఇస్తాం..."

"వార్నింగులతో పని అవుతుందా?"

"ఏమో! మా డ్యూటీ మేం చేస్తాం..."

"పోనీ.. ఏదో ఒకటి చెయ్యండి. ఆ వెధవల దగ్గర్నుండి మాకు ఫోన్లు రాకుండా చెయ్యండి.వేళా పాళా లేకుండా వెధవ కాల్స్ మా మూడ్స్ పాడు చేస్తున్నాయి."

"సారీ! మీకు కలిగిన కష్టానికి చింతిస్తున్నాం.."

"థాంక్యూ.."

విసిగిపోయి వచ్చేశాడు ముకుందరావు. పోలీసులకు కంప్లయింట్ ఇద్దామని.. వాళ్ళని అడిగి చూశాడు. వాళ్ళు ఆధారాలు కావాలన్నారు. పోనీ ఎవరి మీదైనా అనుమానం ఉంటే చెప్పమన్నారు. తెలిసీ తెలియకుండా చెప్పడం కొరివితో తలగోక్కోవడం ఎందుకని ఊరుకున్నాడు.

ఫ్రెండ్సుని అడిగి చూశాడు. వాళ్ళల్లో కొందరికి ఇటువంటి రాంగ్ కాల్స్ వచ్చాయనీ, .కాని అంత భయంకరంగా మాత్రం ఎవరికీ రాలేదని చెప్పారు!

పెళ్ళికాని అందమైన ఇద్దరు ఆడపిల్లలు తనింట్లో ఉండడం వల్లే తన నెంబర్‌కి ఇలాంటి కాల్స్ వస్తున్నాయని చివరికి అతనికి అర్థమైంది!

ఒకనెల రోజులు గడచిపోయి ఇప్పుడు కొంచెం అనుభవం వచ్చింది కనుక ముందస్తుగా పేరు చెప్పకుండా... అవతలి వాళ్ళని మాట్లాడనిచ్చి... అనుమాన మొస్తే 'రాంగ్ నెంబర్' అని ఫోన్ కట్ చేయడం ఇంట్లో వాళ్ళు బాగా అలవరచుకున్నారు.

కాని సరోజకు మటుకు బయట మగవాళ్ళ గొంతులు వింటూంటే... వీళ్ళ గొంతుల్ని తను ఫోన్స్‌లో విన్నానా అని అనుమానం కలుగుతూ ఉంటుంది.

ఈసారి ఆ రోమియోని రెడ్ హాండెడ్‌గా పట్టుకోవాలని పట్టుదల పెరిగింది. తనకున్న పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఫోన్‌కు టేప్ రికార్డర్ కనెక్షన్ ఇచ్చింది.

ఓ అర్ధరాత్రి ఫోన్ వచ్చింది.

సరోజ ఫోన్ అందుకుంటూ టేప్ ఆన్ చేసింది.

"హలో... ఎవరూ... ముకుందరావేనా?"

"నాన్నగారు నిద్రపోయారు... ఏం పని?"

" అయితే డార్లింగ్.. మనం ఎప్పుడు పెళ్ళిచేసుకుందాం? ముందు హనీమూన్‌కు వెళ్ళి... కొన్నాళ్ళు ఎంజాయిచేసి... ఆ తర్వాత పెళ్ళి చేసుకుందామా?'

"మిస్టర్ నీపేరూ.. ఊరూ... ఏంచేస్తున్నావో చెప్పు?"

" నాపేరు అనీల్... బ్యాంక్ క్లర్కును... చాలా... ఇక అడ్రస్ అంటావా... నువ్వెక్కడ కలుస్తానంటే... అదే నా ఇల్లు."

"ఐసీ!...అయితే పోలీసు స్టేషన్‌లో కలుద్దాం.." ఫోన్ పెట్టేసింది.

మరునాడు తండ్రికి క్యాసెట్ వినిపించింది.

"డాడీ! ఈ క్యాసెట్ పోలీసుల కిద్దాం.. వాళ్ళు దీని ఆధారంతో అతన్ని అరెస్ట్ చేస్తారు." ఆవేశంగా అంది సరోజ.

'అవునండీ! ఒకడికి బుద్ధి చెబితే... మిగతా వాళ్ళకీ బుద్ధి వస్తుంది" సుజాత గట్టిగా అంది.

"ఈ ఊళ్ళో రోమియోలకు హెచ్చరికగా ఉంటుంది... కంప్లయింట్ ఇవ్వు డాడీ !" పంకజం సమర్థించింది.

ముకుందరావు పెద్దగా నిట్టూర్చాడు.

"సరోజా... నేను ఫోన్ సరెండర్ చేస్తున్నాను.."

"డాడీ! ఇంట్లో ఎలకలున్నాయని... ఇల్లు తగలబెడతామా... వాళ్ళకి భయపడి మనం ఫోన్ వదులుకుంటామా... రాక రాక వచ్చింది..." సరోజ ఆవేదనగా అంది.

"ఇది వచ్చిందగ్గర్నుండి మనకు మనశ్శాంతి కరువైంది. ఎప్పుడు ఏ వెధవ ఫోన్ చేస్తాడో అని దిగులు..."

"అందుకే పోలీసులకు..." సరోజ మాట పూర్తికాలేదు.

"ఆ ఇస్తే ఏముంది... పెళ్ళి కాని పిల్ల.. స్టేషన్ చుట్టూ తిరుగుతోందన్న చెడ్డపేరుతప్ప. అప్పుడు ఈ పరువు కూడా పోతుంది! ఫోన్ లేకపోయినా బతకగలంగానీ..." ముకుందరావు దృఢంగా అన్నాడు.

ఆ రాత్రి ఇంటిల్లిపాదీ నిశ్చింతగా నిద్రపోయారు. వాళ్ళ ప్రశాంతతని భంగపరిచే ట్రింగ్... ట్రింగ్ ఇకరాదు వాళ్ళింటికి!

★ ★ ★

## స్లిమ్ దీప్తి



వర్ధమాన హిందీ హీరోయిన్ దీప్తి భట్నాగర్. చూడ్డానికి ఎంతో స్లిమ్‌గా కనిపిస్తుంది.

దీప్తి రోజూ తన బ్రేక్‌ఫాస్ట్‌లో బోల్డంత 'వెన్న' తింటుందిట. అంతే కాదు, మధ్యాహ్నం 'లంచ్'లో చపాతీలతో 'నెయ్యి' దిట్టంగా లాగిస్తుందిట. ఇలా వెన్న నెయ్యి తెగ తింటుందిట దీప్తి. అయినా కూడా దీప్తి ఇంత నాజూకుగా ఎలా కనిపిస్తుందా అనేది అందరికీ సందేహమే!

-మౌర్య.